# పర్వతములు మరియు లోయలు

బైబిల్ లోని ప్రాముఖ్యమైన నాలుగు పర్వతములు నాలుగు లోయలు మన ఆత్మీయ జీవితములో మనము ఎదుర్కొనవలసి అనుభవాలకు సాదృశ్యముగా వున్నాయి.

- పర్వతములు మనలను ఉతేజపరచే అనుభవానికి సాదృశ్యము అనగా, మహిమ , విజయం, ఉజ్జీవం, అలాగే లోయలు శ్రమలకు, నిరుత్సాహం, నిస్పృహలకు సాదృశ్యము.
- పర్వతములు విజయమునకు, మహిమకు, ఆశీర్వాదముకు సాదృశ్యము.
- మోషే సీనాయి పర్వతముపై దేవుని కలిసెను
- ఏలీయా కర్మెలు పర్వతముపై గొప్ప విజయమును చూచెను
- యేసు క్రీస్తు రూపాంతర కొండపై తన మహిమను కనపరచెను.

కానీ బైబిల్లో లోయలు వ్యతిరేక అర్థమును కలిగి వున్నాయి, అవి శ్రమలకు,శోధనలు మరియు కష్టాలకు సాదృశ్యముగా వున్నాయి.

1 రాజులు 20 లో మనము రెండు యుద్ధములను చూస్తాము, ఇక్కడ సిరియనులు దేవుని ప్రజలపై యుద్ధము చేయుటకు రావటం చూస్తాము.

- ఈ యుద్ధములో తమకంటే బలమైన జనమును దేవుని ప్రజలు ఒక కొండపై ఓడించుట చూస్తాము.
- 23వ వచనంలో ఇశ్రాయేలు దేవుడు కొండదేవుడని వారిని లోయలలో ఓడించగలమని సిరియా సైన్యము అనుకొనిరి.
- ఇశ్రాయేలు దేవుడు కొండలకే కాదు లోయలకు కూడా ఆయనే దేవుడు

1 రాజులు  20:28

అప్పుడు దైవజనుడైన యొకడు వచ్చి ఇశ్రాయేలు రాజుతో ఇట్లనెను యెహోవా సెలవిచ్చున దేమనగాసిరియనులు యెహోవాకొండలకు దేవుడేగాని లోయలకు దేవుడు కాడని అనుకొందురు; అయితే నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొనునట్లు ఈ గొప్ప సమూహమంతయు నీ  చేతికి అప్పగించెదను.

- ❖ సాతాను అనుకుంటాడు మనము క్రైస్తవులను పర్వతములపై ఓడించేలేము కానీ వారిని మనము లోయలలో ఓడించగలమని తలుస్తాడు.
- ❖ దేవుడు ఆయన పర్వతములకే కాదు లోయలకు కూడా దేవుడని నిరూపించ తలంచుచున్నాడు.
- ❖ దేవుడు మన జీవితములో వచ్చు ప్రతి పరిస్థిలో మనకు విజయమును ఇచ్చుటకు సమర్ధుడు.

## 1 . బాకా లోయ - కన్నీటి లోయ

Psa 84:6

వారు బాకా లోయలోబడి వెళ్లుచు దానిని జలమయముగా చేయుదురు తొలకరి వాన దానిని దీవెనలతో కప్పును.

- ❖ కన్నీటికి సమయము గలదు,

ప్రసంగి 3:4

ఏడ్చుటకు నవ్వుటకు; దుఃఖించుటకు నాట్యమాడుటకు;

లూకా 6:21

ఇప్పుడు అకలిగొనుచున్న మీరు ధన్యులు, మీరు తృప్తి పరచబడుదురు. ఇప్పుడు ఏడ్చుచున్న మీరు ధన్యులు, మీరు నవ్వుదురు.

- ఈ లోకములో మనం అందరము కన్నీటిని చూస్తాము.

కానీ మనం ఆ స్థితిలో నిలిచి పోకూడదు, మనము బాకా లోయను ధాటి సీయోనును చేరవలెను.

Psa 84:6

వారు బాకా లోయలోబడి వెళ్లుచు దానిని జలమయముగా చేయుదురు తొలకరి వాన దానిని దీవెనలతో కప్పును.

Psa 84:7

వారు నానాటికి బలాభివృద్ధినొందుచు ప్రయాణము చేయుదురు వారిలో ప్రతివాడును సీయోనులో దేవుని సన్నిధిని కనబడును.

సీయోనులో దేవుని సన్నిధికి ఎలా చేరగలము, బాకా లోయ గుండా వెళ్ళుట ద్వారా మాత్రమే.

చాల సార్లు పర్వతములు ఎక్కాలి అంటే లోయలగుండా ప్రయాణించాలి.